

జవహర్‌నగర్ కార్పొరేషన్ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి



తూంకుంట మున్సిపాలిటీ సమావేశంలో మార్గ నిర్దేశం చేస్తున్న మంత్రి చామకూర

# గడపగడపకు మ్యానిఫెస్టోను తీసుకెళ్లాలి

- ప్రతిపక్షాల తీరును ఎండగట్టాలని శ్రేణులకు పిలుపు
- కార్యకర్తల సమావేశంలో మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, అక్టోబర్ 25:** బీఆర్ఎస్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను గడగడపకు తీసుకెళ్లాలని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. బుధవారం జవహర్‌నగర్, తూంకుంట మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం శామీర్‌పేట మండలంలోని ఆలియాబాద్‌లో, ఘట్‌కేసర్ మండల నాయకుల సమావేశం చౌదరిగూడలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తూ ఎన్నికల ప్రచారం బూత్ స్థాయిల్లో జరగాలన్నారు. బూత్ కమిటీలు క్రియాశీలకంగా పని చేసేందుకు నాయకులు కృషి చేయాలన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేండ్లలో రాష్ర్టాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన తీరును ఓటర్లకు వివరించాలన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులను కలిసి ఓటు అభ్యర్థించాలని సూచించారు. రైతుబీమా, రైతుబంధు, ఆసరా పింఛన్లు, మిషన్ భగీరథ, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ తదితర పథకాలు గడగడపకు చేరాయన్నారు. కొత్తగా ఎన్నికల మ్యానిఫెస్టోలో కేసీఆర్ బీమా పథకం, ఆసరా పింఛన్ల పెంపును విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఇప్పటికే రైతు బీమా ఎన్నో రైతు కుటుంబాలను ఆదుకుందన్నారు. ఇదే తరహాలో పేదలను కేసీఆర్ బీమా పథకం ఆదుకుంటుందన్నారు. ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రి సూచించారు. అలాగే కాంగ్రెస్, బీజేపీ తీరును ఎండగట్టాలన్నారు. ఈ సమావేశాల్లో ఘట్‌కేసర్ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి పన్యాల కొండల్ రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. జవహర్‌నగర్ సమావేశంలో మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేషన్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, తూంకుంట సమావేశంలో చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ పన్యాల వాణివీరారెడ్డి, బీఆర్ఎస్ తూంకుంట మున్సిపాలిటీ అధ్యక్షుడు నోముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, యాదగిరి, కౌన్సిలర్లు నర్సింగరావు, సురేశ్, పాండు, రాజ్‌కుమార్ యాదవ్, హరిబాబు, ఆ కోఆప్షన్ సభ్యులు శఫీయుల్లాబేగ్, శ్రీధర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు రాణి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిస్ ఆంధ్రప్రదేశ్ రన్నరప్‌గా మల్లిక శ్వేతశర్మ





కుత్బుల్లాపూర్,అక్టోబర్25: బీఎన్ఆర్ గోల్డ్ అండ్ డైమెండ్స్ సమర్పణ ఆధ్వర్యంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ యువతుల అందాల పోటీలలో పాల్గొని టాప్‌త్రీ విజేతలలో ఒకరుగా కుత్బుల్లాపూర్ చింతల్ ప్రసూననగర్ ప్రాంతానికి చెందిన చెట్లపల్లి మల్లిక శ్వేత నిలిచారు. ఈ నెల 18న ఆంధ్రప్రదేశ్ విజయవాడ హోటల్ హయత్ ప్లేస్‌లో డైరెక్టర్ సత్తీష్ అడ్డాల పర్యవేక్షణలో జరిగిన ఈ అందాల పోటీలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మల్లికా శ్వేత విజేతగా నిలిచినందుకు క్రౌన్ విన్నర్ ట్యాగ్స్‌తో పాటు బహుమతిని అందుకున్నారు. తన గెలుపు వెనుక తన తల్లిండ్రులు గీతశర్మ సూర్యనారాయణ శర్మ, సోదరుడు ప్రణయ్‌తేజ ప్రోత్సాహకం ఉందని, ఇదేస్ఫూర్తితో మరింత ముందుకు వెళ్తానని మల్లిక శ్వేత తెలిపారు.

## భక్తులకు అన్నదానం




**శామీర్‌పేట, అక్టోబర్ 25 :** తూంకుంట మున్సిపాలిటీ ఉప్పర్‌పల్లిలోని పెద్దమ్మ ఆలయంలో ప్రతి బుధవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని ప్రజలు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలి ఆలయ నిర్వాహకులు కోరారు. బుధవారం పెద్దమ్మ ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టగా భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.



# అందాలు..కనువిందు

- జవహర్‌నగర్‌లో ఆకట్టుకుంటున్న పచ్చిక బయళ్లు
- ఆహ్లాదకర వాతావరణం..అబ్బురపరిచే పచ్చదనం

**జవహర్‌నగర్, అక్టోబర్ 25:** జవహర్‌నగర్ అంటే డంపింగ్ యార్డ్... దాని నుంచే దుర్వాసన... కలుషితమైన వాతావరణం అంటూ ప్రజలు భయపడేవారు... కానీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జవహర్‌నగర్ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. డంపింగ్ నుంచి వచ్చే దుర్వాస తగ్గిపోయింది. కలుషతమైన నీటిని లిచెట్ ట్రీట్‌మెంట్‌తో తాగునీటిగా మార్చుతున్నారు... కార్పొరేషన్ పరిసర ప్రాంతాలు పచ్చని చెట్లతో... పెద్ద పెద్ద గుట్టలతో మరో కోనసీమను తలపిస్తూ ఆహ్లాదాన్ని పంచుతూ పచ్చని చెట్లతో చూపురులను ఆకట్టుకుంటుంది.





## విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన నేతలు



ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన నేతలు

దుండిగల్,అక్టోబర్ 25: ప్రభుత్వ విప్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్‌రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో పాటు మహిళాసంఘాల నేతలు,సంక్షేమసంఘాలు,యువజన సంఘాల నేతలు, ప్రజలు బుధవారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. కొందరు తమ బస్తీలు/కాలనీలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ వినతి పత్రాలు అందజేయగా, మరికొందరు ఎమ్మెల్సీ రాజుకు దసరాపండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు



పోలింగ్‌బూత్‌లను పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారి సైదులు

దుండిగల్, అక్టోబర్ 25: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు పోలింగ్‌బూత్‌లను బుధవారం నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు సందర్శించారు. ఈ సందరర్భంగా ఆయా కేంద్రాల్లో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు ఉన్న పరిస్థితులను పరిశీలించడంతో పాటు ప్రతి కేంద్రంలో నీటివసతి, ర్యాంపు, కరెంట్, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు ఉన్నాయా..? అనే అంశాలపై ఆరా తీసారు. అదే విధంగా పోలింగ్ సిబ్బంది కావాలసిన వసతులను పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే సాధారణ ఎన్నికల పోలింగ్‌ను సజావుగా నిర్వహించేందుకు అన్నిచర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఓ సెక్టార్ అధికారులు, బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు, సిబ్బంది ఉన్నారు.

## ఎస్ఎంఈసీలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



పట్టాలు అందుకున్న విద్యార్థులతో అధ్యాపకులు

కుత్బుల్లాపూర్, అక్టోబర్25: దూలపల్లి సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాలలో 2019-2023 విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, డైరెక్టర్ జి.చంద్రశేఖర్‌యాదవ్, జి. జైకిసన్‌యాదవ్, జి.రాజశేఖర్‌యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.చంద్రశేఖర్‌పాత్రలతో పాటు అధ్యాపకులు విద్యార్థులు వారి తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు పట్టాలన అందించారు. ఈ సందర్భంగా వరంగల్ నీట్ సీఎస్ఈ డిపార్ట్‌మెంట్ హెడ్ కెవి కాదంబరి, ఫ్రొఫెసర్ అశోక్ హాజరయ్యారు.

## దుర్గం చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య

మాదాపూర్, అక్టోబర్ 25: తండ్రితో గొడవపడి తీవ్ర మనస్థాపం చెందిన కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన బుధవారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. గాజులరామారంలో నివాసం ఉంటున్నసంపత్ కుమార్ (45) క్యాబ్ డ్రైవర్‌గా చేస్తు జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 24వ తేదీన తండ్రికి సంపత్ రావుకు మధ్యలో క్యాబ్ విషయమై గొడవ జరిగింది. దీంతో తీవ్ర మనస్థాపంతో ఈ నెల 25వ తేదీన ఉదయం మాదాపూర్‌లోని దుర్గం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. సంపత్ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్న కంపెనీలో కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో ఆర్థిక ఇబ్బంపదు తలెత్తి ఉండవచ్చున్న కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు.